

మొక్కకు నీరు పోసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

# ‘రేవా’లో యోగా డే

సాక్షి బెంగళూరు: నగరంలోని రేవా విశ్వవిద్యాలయంలో మహావతార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ చాన్సలర్ డాక్టర్ పి. శ్యామరాజు మాట్లాడుతూ యోగా వల్ల క్రమశిక్షణ, మానసిక స్థైర్యం, అంతర్గత శక్తి పెంపుదల వంటి ఎన్నో మేలులు చేకూరుతాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ జాన్ ఎబినేజర్ పాల్గొని యోగా ప్రాముఖ్యతను వివరించారు. ఇండియన్ యోగా అసోసియేషన్ కర్ణాటక కార్యదర్శి యోగామిత్ర డాక్టర్ ఏ.సుబ్రహ్మణ్యం పలు యోగాసనాలను విద్యార్థులు, సిబ్బంది చేత వేయించారు.